


'పేపరు రేటు పెరిగిందండీ!' అన్నాడు పేపరు కుర్రాడు సంచీలోంచి ఏదో బయటికి తియ్యబోతూ.

'ఎంతా.' అంది సీత.

'దిన పత్రిక రెండు రూపాయలు.' యింకా ఏదో చెప్పబోయాడు.

'సరే-సరే. మొన్న ఫస్టుకి బిల్లు పట్టుకు పోయావుగా! వచ్చే ఫస్టుకి చెప్పొచ్చుగా యిప్పట్నుంచీ ఎందుకా ముచ్చట' అంది.

'ఈ పదిహేను నుంచే పెరుగుతయ్యని మా సేటు చెప్పమంటే వచ్చానండీ!' అని తుర్రుమన్నాడు.

సీతకి యీ సంభాషణ గుర్తొచ్చింది

ఆమె తీరిక సమయాల్లో యింటి బడ్జెట్ నోటి లెక్కలు వేసుకుంటుంది. అందు లోంచి ఏ ఖర్చయినా తగ్గించ వీలవు తుందా అని. ఎటు తిరిగీ రావు తెప్పించు కునే దిన పత్రికా తను ఆరు రూపాయ లిచ్చి పెట్టుకున్న అంట్లు తోమే అచ్చమ్మా తప్ప.... మిగిలినవన్నీ కనీసపు జీవితావస రాలకి సరిపడేవే!

రావు పేపరు ఒక్క రోజు రాకపోతే పిచ్చి గంగిర్లైత్తినట్టు తిరుగుతాడు. పేపర్లో తల దూర్చాడంటే అన్నీ చికాకులూ మరచి తన్మయుడై పోతాడు.

ప్లాస్టిక్ బుట్ట పట్టికెళ్ళిన రావు ముచ్చటగా మూడు తెచ్చాడు. అవి కన్నెపిల్ల బుగ్గ ల్లాగా దోర దోరగా వున్నాయి.

'ఇవేమిటండీ!' అని విస్తుపోయింది సీత.

'అవి పావు కిలో! నలభై పైసలట' అన్నాడు రావు.

చిన్న పెరడుంటే కూరగాయలు కాయించుకోవచ్చు. గిరిగారన్నట్టు యింటిం టికీ ఓ కుటీర పరిశ్రమలా—

ఇంటింటా కూరగాయల తోటలని

---

మనదేశ చరిత్ర పలుమార్లు తిరగేసినా కనుపించేది పైసా కూడా పెరగని గుమాస్తాగిరికి అంకితమైనవారి జీతాలు, తరగని వారి కష్టాలు.

---

అదేమంటే—

'ఓసి పిచ్చిదానా! మవ్విచ్చే పదిహేను ఇరవయ్యి పైసలకి ప్రపంచం మొత్తం వచ్చి తెల్లారేసరికి నీ ఒళ్ళో కూర్చుం టుంది చూడు' అంటాడు.

పోనీ ఆయన అల్పానందాన్ని ఎందుకు పాడు చెయ్యాలి. పేపర్ బొత్తిగా దండు గని అనలేం! నెలాఖరుకి అమ్మితే రెండు రూపాయలైనా వస్తాయి' అనుకుంటుంది సర్ది చెప్పుకుంటూ.

'టమాటాలు పట్టాండి' అంటే పెద్ద గోరాగారు ఏనాడనగా చెప్పారు! ఇంటి చుట్టూ కొత్త కొత్తగా మొలిసింది. ఇంటి పక్క మురుగు కాలువ తప్పితే ఎలాటి రక్షణా లేదు. దొడ్డికేం కావలసినంత వుంది. గోడయినా పెన్సింగయినా పెట్టాలి. పీటీవరతి వుండాలి. వీటికి ఎంత పెట్టుబడి కావాలి. అన్నీ వుంటే నెలకి యాభై రూపాయల కూరగాయలు కాయి. దొమ్మ... తను చచ్చే చాకిరి చేస్తుంది. ఇవన్నీ ఆలో చనలగానే మిగిలిపోతాయి సీతకి.

నానిగాడు చెంగు పట్టి లాగేసరికి పాలు

తోడు వెయ్యాలని గుర్తొచ్చింది. అర్ధ శేరు పాలంటే నాలుగు కప్పులు. సీతకి చిన్న తనం గుర్తొస్తుంది. వాళ్ళమ్మ పెరుగుమీద మీగడ తీసి సీత కంచంలో వేసేది. సీత బల్బున గోల చేసేసి తినలేక.

తల్లి గుర్తొస్తే 'నువ్వొక్కడు న్నా వమ్మా! నా సౌఖ్యం-శాంతీ సీతోనే పోయాయి. నా కష్టాలు చూడు' అను కుంటోంది ఆవేదనతో.

పంపీవాడి పాలూ, తమకి కాఫీ, మజ్జిగా అర్ధ రూపాయి తీసుకుని అంత కటికనీళ్లు పొయ్యటానికి వాళ్ళకి చేతులు ఎట్లా వస్తాయో—అదేదో దేశంలో అసలు పాలల్లో నీళ్ళు కలపటం అంటే ఏమిటో తెలీదట.


'మా ఆయన పెట్రోలు ఖర్చు పెరిగిం దని బెంగ పెట్టుకుని మంచం ఎక్కాడు సీతా! నిన్నా-యివ్వాళా లేవలేదు....' అంటుంది ఎదురింటి విమల, వాళ్ళకి స్కూటరుంది వాళ్ళ పరిధిలో వాళ్ళకీ జీవితం యిరుకే కాబోలు.

పైమేడ అతను నెలకి మూడు వందల రూపాయల సిగరెట్లు కాలుస్తాడట కొస్త అటూ-ఇటూగా తమ నెల జీతానికి రెట్టిం పన్న మాట. తమకి నెలలో ఒక పది మిగిల్తే ఎంతో ఆదా చేసినట్టూ ఒక పది అప్పు చేస్తే చెప్పరానంత బరువు....

తమ జీవితంలో ఒక నెల మరిచి పోలేనిది సీతకు.

సీత వాళ్ళన్నగారింటికి వెళ్తే అతను వంద రూపాయలు చేతిలో పెట్టాడు. అతను ఒక కలప అడితీలో గుమాస్తాగా వుంటాడు. అందులోనే అతని నిజాయితీకి వ్యాపార దోరణికీ మెచ్చి యజమాని ఒక అర్ధ వాటా ఏర్పాటు చేశాడు. పైన ఎల్. ఐ. సీ. ఏజంటుగా కొంత రాబడి వుంది సీతని తీసికెళ్ళి అంతో యింతో పెట్టి పంపుతూ వుంటాడు. సీత లేనికాలం పాల మినహాయింపులూ అవీ కలిపి పాతిక మున్నయి మిగిల్చాడు రావు. అవీ యివీ కొస్త అటూ యిటూగా మొత్తం నూట యాభై రూపాయలయ్యాయి అవి ఎంత ధీమా నిచ్చాయి సీతకి.

ఏ వస్తువు చూస్తే అది నేను కొనుక్కో గలను అనుకునేది. ఇంకో యాభై చేరిస్తే రేడియో వస్తుంది. ఫాను కొనుక్కుంటే దోమల బాధ తప్పుతుంది. ఇన్ని ఆలో చనలు వస్తున్నాయి. మా యింటికి ఏ వస్తువు రానున్నదో అనుకునేది. ఏ వస్తువూ రాలేదు కాని పని నెల్ల నానిగాడికి జబ్బు వచ్చింది. ఈ రోజుతో పోతుం దేమో - ఇవ్వాళ తగ్గిపోతుందేమో అను కుంటూ అయిదూ పదీ తీసి ఖర్చు చేశారు. ఈ డాక్టర్లు ఎంత నిర్దయులో...కాగితం ముక్కమీద నాలుగక్షరాలు రాసిచ్చే దానికి అయిదు రూపాయలు ఫీజుట....'భగ వంతుడా! నాకు రేడియో వద్దు. ఫాను వద్దు. నా వూపిరి తీసుకుని నా బిడ్డను బ్రతి కించు. మా చీకటి బతుకుల్లో చిన్న వెలుగు




విచ్చే పసికందు. వీడ్ని మటుకు మాకు దూరం చెయ్యొద్దు' అని వెక్కి వెక్కి ఏడ్చింది.

ఇరవై రోజులకి వాడికి తగ్గి యింట్లో తిరగటం మొదలు పెట్టినపుడు సీత మొహంలోకి జీవకళ వచ్చింది.

వెనకటి రోజుల్లో రూపాయి పెడితే చీర- రూపాయిన్నర పెడితే బస్తా బియ్యం వచ్చేవట! అలాటి స్వర్ణ యుగం మళ్ళీ వస్తుందా? ఈ ఆధునిక యుగంలో ఎన్ని సౌకర్యాలున్నాయి. అన్నీ డబ్బున్న వాళ్ళకే గది. నిజానికి సామాన్యుడు అందులో ఏం అనుభవిస్తున్నాడు. కడుపులో కరకరలాడుతుంటే టైమ్ చూసింది. పన్నెండే! ఇంకా ఆయన రావటానికి గంట టైముంది. ఇవ్వాళ అప్పుడే ఆకలిగా వుంది. ఇంట్లో వున్నదాన్ని నాకే యిట్లా వుంటే ప్రొద్దుననగా గుక్కెడు కాఫీ నీళ్లు తాగి అంత దూరం ఆఫీసుకు నడుచుకుంటూ వెళ్ళిన ఆయనకి ఎంత ఆకలేస్తుందో అనుకుంటే ఆమె మనసు జాలితో కరిగి నీరయ్యింది

'ఇవాళ ఫస్టు గదూ- మరిచే పోయాను' అనుకుంది ఏదో గుర్తొచ్చినట్లు. 'ఇవ్వాళో రేపో జీతాలొస్తే సరుకులు తెప్పించాలి. డబ్బాలన్నీ వెక్కిరిస్తూ యింట్లో ఒకటుంటే ఒకటి లేక యిల్లు అయ్యవారి నట్టిల్లులా వుంది ఎవడో వాడూ మాలాటి వాడే నేమో!' అనుకుంది.

'సరిగ్గా ఒకటో తారీకు నాటికి ఠంచనుగా ధరలు పెరిగి తీరుతాయి. ఏ నెలకా నెల ఒక రూపాయి పెరగటమే కాని ఒక పావలా ఆ బడ్జెట్లోంచి మిగలటం జరగదు. మధ్య తరగతివాళ్ళ నడ్డి విరగ్గొడుతున్నారు' అనుకుంది. కూరల ధర, బియ్యం ధర, బట్టల ధర, పెట్రోలు- పప్పులు—అన్నీ నిష్పక్షపాతంగా పోటీలు పడి పెరిగాయి.

రావు ఎప్పుడొచ్చాడో లోపలికి—చొక్కా విప్పి కొంకికి తగిలించి, జీతం తీసి సీత చేతిలో పెట్టాడు.

సీత మొహంలో ఆలోచన్లు అతను చదివాడేమో!

'ఇవి రొక్కాలే పెరగలేను. మన జీతం నూట అరవయ్యే సీతా!' అన్నాడు. *